TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 227 | ఆదివారం 09-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

### మెటాకు కేంద్రం ఆదేశాలు




2లో

- డీప్‌ఫేక్‌లపై చర్యలు తీసుకోండి: మెటాకు కేంద్రం ఆదేశం
- సోషల్ మీడియా కంటెంట్‌కు సంస్థలే బాధ్యత
- జూఆవీపై కూడా కేంద్రం చర్చలు
- భారత చట్టాలపై మెటాను కేంద్రం ప్రశ్నించింది
- ఇన్‌స్టాగ్రామ్ రికమండేషన్ అల్గోరిథమ్‌పై ఆరా
- డీప్‌ఫేక్‌లను అడ్డుకునేందుకు చర్యలు ఉన్నాయన్న మెటా

## ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

### యువతకు మోదీ పిలుపు



- యువత సమస్యలకు పరిష్కారాలు చూపాలి: మోదీ
- సవాళ్లను అవకాశాలుగా మార్చాలి
- నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి
- మార్పులకు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలి
- దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి
- యువత నిర్ణయాలు వికసిత్ భారత్‌కు కీలకం
- ప్రతి నిర్ణయంలో దేశ ప్రయోజనాలు చూడాలి
- మహిళల ప్రాతినిధ్యం పెరగాలి: మోదీ
- 'పరం ప్రజ్ఞ' ఏఐ సూపర్ కంప్యూటింగ్ కేంద్రం ప్రారంభం

పేజి 2లో ▶

దేశ యువతరం సామర్థ్యాలపై తమకు ఎంతో విశ్వాసం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ దిశగా సాగే మన దేశ ప్రయాణానికి వారి అవసరం ఎంతో ఉందని తెలిపారు. అయితే, ఏ తరం వారైనా దేశ బాధ్యతను విస్మరించొద్దని సూచించారు. ఐఐటీ దిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ప్రధాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మోదీ ప్రసంగించారు. "ఐఐటీ దిల్లీ గ్రాడ్యుయేట్ల పట్ల గర్వంగా ఉంది. ఇప్పుడు చదువు పూర్తిచేసుకుని మీరు (విద్యార్థులు) అడుగుపెట్టే బయటి ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. సాంకేతికత దగ్గర్నుంచి అనేక రంగాల్లో విస్తృత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాబోయే 20-30 ఏళ్లలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండాలి. నిత్య విద్యార్థిలా నేర్చుకోవాలి. అలాంటి వారే విజేతలుగా నిలుస్తారు" అని మోదీ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

## నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:



- ప్రియాంక ఆరోగ్యం అత్యంత విషమం
- ఐసీయూలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని
- ఆప్నియా టెస్ట్‌కు శరీరం సహకరించలేదు
- సోడియం స్థాయిలు 160కి పైగా
- కుమార్తె బతికేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- ఘటనపై ప్రియాంక తండ్రి తీవ్ర ఆవేదన
- ప్రమాదంలో ప్రియాంకకు తలకు తీవ్ర గాయాలు
- మద్యం మత్తులో కారు ఢీకొట్టినట్లు ఆరోపణలు
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

## 15 ఆగస్ట్‌న ప్రారంభించనున్న సిఎం



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్ట్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి




ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది. డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్ధం చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్‌ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు




**సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు**

**రైతులు ఆరుతడి పంటలనే వేయాలి**

**సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి**

ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.



## టీచర్లపై బురదజల్లే చర్యలు సహించడం

- మెగా డిఎస్సీని ..దగా డిఎస్సీ అంటే ఎలా
- అసలు డిఎస్సీ అంటే ర్జతం తెలియని వరే విమర్శలు
- కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే నిందలేస్తారా
- కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డిఎస్సీ టీచర్ల ధర్నా

2లో

## వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

- రెండు ఏళ్ల కూటమి పాలనలో సుపరిపాలన
- వైసీపీ హత్యా రాజకీయాన్ని తిప్పికొట్టాలి
- బీసీలకు వెన్నెముకగా నిలిచిన తెదేపా
- పారిశ్రామిక ప్రగతితో యువతకు భవిష్యత్తు
- మెగా డిఎస్సీతో వేలాది ఉద్యోగాలు

**మంగళగిరి, ఆగష్టు 08 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, నారా లోకేష్ కష్టంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని మండిపడ్డారు.



2లో

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు



తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు నీటి వాటాల విఒషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది

నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# సంపాదకీయం

## గాంధీ గర్వించే 'దేశద్రోహులు'!

'ఏ దేశ పౌరులలోనైనా మహోన్నతులు ఎవరు? ప్రజాహితాన్ని పట్టించుకోని పాలకులను ప్రశ్నించేవారు, అధికారానికి ఎట్టి పరిస్థితులలోను మోకరిల్లనివారు, దేశ స్వాతంత్ర్యాన్ని, జాతి గౌరవాన్ని కాపాడేందుకు, అవసరమైతే ప్రభుత్వాన్ని సైతం ఎదిరించేందుకు వెనుకాడనివారే నిక్కమైన దేశభక్తులు, గొప్ప పౌరులు' -- ఇవి, ఫ్రెంచ్ రచయిత ఆల్బర్ట్ కామూ ఉద్ఘాటించిన సత్యాలు.

ఇరవయో శతాబ్ది బ్రిటిష్ చరిత్రకారులలో అగ్రగణ్యుడైన ఏజేపీ టేలర్ ఆధునిక జర్మనీ, ఆధునిక బ్రిటన్, ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాలు, లార్డ్ బీవర్ బ్రూక్ మీడియా సామ్రాజ్యంపై పలు పుస్తకాలు రాశారు. అయితే అన్నిటిలోకి తనకు బాగా ఇష్టమైన పుస్తకం 'ఏశ్త్రవ ఽతీశీబఎశ్రీవ మీుఎవతీం' అని ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. గ్రేట్ బ్రిటన్ విస్తరణవాద, సామ్రాజ్యవాద విదేశాంగ విధానాలను వ్యతిరేకించిన బ్రిటిష్ రాజనీతిజ్ఞుల గురించిన అధ్యయనాలే ఆ విశిష్ట గ్రంథం.

19వ శతాబ్ది ఉదారవాద రాజకీయవేత్త జాన్ బ్రైట్ ఆ రాజనీతిజ్ఞులలో ఒకరు. బ్రైట్ మహాశయుడు ఒక సార్వకాలిక మహావక్త. కామన్స్ సభలో పార్లమెంటరీ సంస్కరణలు, విదేశాలలో బ్రిటిష్ సైనిక జోక్యాలకు వ్యతిరేకంగా ఆయన ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చేశాయి, పాలకులకు దడ పుట్టించాయి. ప్రభుత్వ విధానాలపై ఆయన విమర్శలు టోరీలను కోపావేశులను చేశాయి. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా బ్రైట్ వదరుతున్నాడని వారు ఆరోపించారు. ఆ అభియోగంపై ఆ ఉదారవాద రాజనీతిజ్ఞుడు తీక్షణంగా ప్రతిస్పందించాడు: 'నేను మీ కంటే ఎక్కువగా ఆంగ్లేతరుడిని, దేశ వ్యతిరేకిని ఎలా కాగలను? నేను ఈ గడ్డపై పుట్టలేదా? నేను కూడా మీరు వచ్చిన ఇంగ్లీష్ వంశం నుంచే రాలేదా? నా కుటుంబం ఈ దేశ భద్రత, శ్రేయస్సుకు కట్టుబడలేదా? నాకు ఉన్న సిరి సంపదలు ఏవైనా మీ ఆస్తిపాస్తుల మాదిరిగానే మన మాతృభూమి సుపరిపాలనపైనే ఆధారపడి ఉన్నాయి కదా. మరి ఈ దేశ వ్యవహారాలకు సంబంధించిన ఒక అంశంపై తోటి దేశస్థుడు ఒకరు భిన్నాభిప్రాయాన్ని కలిగి ఉన్నాడనే కారణంతో అతడిని దేశ ద్రోహి, జాతి వ్యతిరేకి అని మీరు ఎలా అంటారు?'

నేను ఈ మాటలను మూడు దశాబ్దాల క్రితం మొట్టమొదటిసారి చదివినప్పుడు నా మనసులో నాటుకుపోయాయి. ముఖ్యంగా 'దేశ ద్రోహి' లేదా 'దేశ వ్యతిరేకి' (యాంటీ--నేషనల్) అనే నిందాపూర్వకమైన తిట్టు నా యవ్వనకాల భారతదేశంలో సర్వత్రా వినిపిస్తుండేది. సాక్షాత్తూ మన ప్రధానమంత్రే స్వయంగా ఆ దూషణ పదాన్ని ఉపయోగించారు. 1971లో భారీ మెజారిటీతో అధికారాన్ని గెలుచుకున్న ఇందిరాగాంధీ క్రమంగా నిరంకుశ పాలకురాలిగా పరిణమించారు. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకపోయారు. రాజ్యాంగ వ్యవస్థలు, సంస్థలు అన్నిటినీ తన అధికారానికి దాసోహం చేసుకున్నారు. భారత జాతీయ కాంగ్రెస్‌ను తన కుటుంబ సంస్థానంగా మార్చివేశారు. ఇందిర పాలనా విధానాలను స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక ప్రజానాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రశ్నించారు.

ఆయనతో సహా ప్రతిపక్ష నాయకులు చాలామందికి విదేశీ నిధులు అందుతున్నాయని ఇందిర ఆరోపించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తన విమర్శకులను దేశ వ్యతిరేకులు అని నిందించారు. మోదీ సర్కార్ విధానాలను వ్యతిరేకించే వారికి ప్రత్యర్థి దేశమైన పాకిస్థాన్ నుంచి ఆర్థిక లబ్ధి సమకూరుతుందని లేదా అమెరికా వ్యాపార దిగ్గజం జార్జి సోరోస్ తరఫున వ్యవహరిస్తున్నారని ప్రధానమంత్రి మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనను, మెజారిటేరియన్ విధానాలను వ్యతిరేకించేవారిని 'తుక్డే తుక్డే గ్యాంగ్'గా అభివర్ణిస్తున్నారు. ఈ సువిశాల భారతదేశాన్ని మరోసారి ముక్కలు చెక్కలు చేసేందుకు విదేశీ ప్రభుత్వాల తరఫున వ్యవహరిస్తున్నారని కూడా విమర్శిస్తున్నారు. 'అర్బన్ నక్సల్స్', 'మెకాలే పుత్రులు' సహా మరెన్నో నిందాపూర్వక మాటలతో దూషిస్తున్నారు.

ఈ దూషణలు, ఆరోపణలు అన్నీ నిరాధారమైన అనుమానాలే. ఒక స్పష్టమైన మానసిక రుగ్మతకు అవి తార్కాణాలు. ప్రశ్న పత్రాల లీక్‌లతో సహా ప్రభుత్వ విద్యావ్యవస్థలోని అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అశేష విద్యార్థుల నిరసనలపై సంఘ్ పరివార్ విమర్శలు ఆ అనుమానాస్పద ఆలోచనా విధానానికి తాజా నిదర్శనాలు. భారతీయులను రెండు వర్గాలుగా విభజించడం సంఘ్ పరివార్‌కు చెందిన అతి జాతీయవాదులకు పరిపాటి. మొదటి వర్గం దేశభక్తులు. వీరు జాతిశ్రేయస్సుకు అంకితమయినవారు. రెండో వర్గం దేశద్రోహులు. వీరు విశ్వాసఘాతకులు. మాతృభూమి ఉన్నతికి వ్యతిరేకులు. మోదీ ప్రభుత్వ మద్దతుదారులు మొదటివర్గం కిందకు వస్తారు. ప్రభుత్వ విధానాలతో విభేదించేవారు రెండో వర్గం కిందకు వస్తారు. అప్పుడప్పుడూ భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసేవారు సైతం దేశద్రోహుల కిందే లెక్క.

విద్యార్థుల నిరసనల సందర్భంలో 'దేశద్రోహి' అనే నిందాపూర్వక మాటలోని ద్వేషపూరిత కపటత్వం సుస్పష్టంగా కనిపిస్తున్నది. నేహా దీక్షిత్ ఇటీవల 'హిమల్'లో రాసిన ఒక వ్యాసంలో, ఆ నిరసనల్లో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ విద్యార్థిని ఒకరు చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు: 'నాకు ఊహ వచ్చినప్పటి నుంచీ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారంతా 'దేశద్రోహులే' అన్న తిరస్కారపూరిత మాట వింటున్నాను. అయితే జాతీయ ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీక్‌లు, వాటికి కారణమైన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చేందుకు దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ చేసిన ప్రయత్నాలు అవగతమైన తరువాత నేను ఒక సత్యాన్ని గ్రహించాను-- లీక్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు దేశద్రోహులు కారని, భారత ప్రభుత్వమే దేశద్రోహానికి పాల్పడుతోందని'. నిండు సత్యం ఉన్న నిశిత వ్యాఖ్య ఇది, సందేహం లేదు.

ప్రభుత్వాన్ని అధిక్షేపించేందుకు వ్యంగ్యాన్ని ఉపయోగించుకోవడం ప్రస్తుత విద్యార్థి నిరసనల విలక్షణ విశేషం. ఈ యువ నిరసనకారులకు తెలియకపోవచ్చుగానీ దేశ పాలకులను నిలదీసేందుకు తాము ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యంగ్యాత్మక అవహేళనలకు గౌరవార్హమైన పూర్వ దృష్టాంతాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులు విదేశీ ప్రభుత్వాల నుంచి ఆర్థిక లబ్ధి పొందుతున్నారని ఇందిరాగాంధీ ఆరోపించినప్పుడు స్వతంత్ర పార్టీ ఎంపీ పిలూ మోడీ ఒకరోజు 'నేను సీఐఏ ఏజెంట్‌ను' అని రాసి ఉన్న ప్లకార్డును మెడకు కట్టుకుని లోక్‌సభకు వచ్చారు. దశాబ్దాల అనంతరం మోదీ సర్కార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా నిరసనలు ప్రజ్వరిల్లినప్పుడు బెంగళూరులో ఒక బహిరంగ సభకు స్వాతంత్ర్యానంతర భారతీయ సాహిత్య దిగ్గజాలలో ఒకరైన గిరీశ్ కర్నాడ్ 'నేనూ అర్బన్ నక్సల్‌నే' అని రాసి ఉన్న ఒక ప్లకార్డును మెడకు కట్టుకుని వచ్చారు. అధికారాన్ని వెటకారం చేయడంలో ఈ విలక్షణ సంప్రదాయాన్ని విద్యార్థి నిరసనకారులు మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లారు.

నిజమైన జాతీయవాది ఎవరు? ఆగ్నేయాసియా దేశాలలో జాతీయోద్యమాలను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆంగ్లో--ఐరిష్ రాజకీయ శాస్త్రవేత్త బెనిడిక్ట్ ఆండర్సన్ ఒకసారి ఇలా రాశారు: 'ఇంట సొంత పౌరులపైన, బయట విశాల ప్రజానీకానికి వ్యతిరేకంగా తమ సొంత దేశం లేదా ప్రభుత్వం పాల్పడుతున్న నేరాలకు సిగ్గుపడనివారు, పడలేనివారు ఒక నిజమైన జాతీయవాది కాదు, కాలేడు కూడా. ఆండర్సన్ భావనతో గాంధీ, అంబేడ్కర్ అంగీకరించి ఉండేవారు. భారతీయ సమాజంలో సర్వత్రా ఉన్న అసమానతలు, జాతి పురోభివృద్ధికి ఆటంకమవుతున్నాయని, బ్రిటిష్ వలసపాలన నుంచి విముక్తమయ్యే లోగానే సామాజిక అంతరాలు, ఆర్థిక అసమానతలను అంతమొందించే కృషి ఆరంభమవ్వాల్సిన అవసరం ఉందని గాంధీ, అంబేడ్కర్ ఇరువురూ భిన్నరీతుల్లోనే అయినప్పటికీ, పూర్తిగా గుర్తించారు. మరీ ముఖ్యంగా నిమ్న కులాల వారు ఎదుర్కొంటున్న అణచివేతలు, మహిళలకు మానవ హుందాను నిరాకరిస్తోన్న సామాజిక దురాచారాలు, దౌష్ట్యాలు శిఖరసమానులైన ఆ మానవీయులను అమితంగా వ్యాకులపరిచాయి. వివక్షలు, అన్యాయాల నుంచి వారిని విముక్తం చేసేందుకు ఆ ఇరువురూ దృఢ సంకల్పంతో కృషి చేశారు.పరాయి పాలనను వదిలించుకుని, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా వ్యవస్థీకృతమైన భారత్, కుల అస్తిత్వాలను, జెండర్ అసమానతలను నిషేధించిన రాజ్యాంగాన్ని శిరసావహిస్తోంది.

### టీచర్లపై బురదజల్లే

## చర్యలు సహించడం

మొదటిపేజీ తరువాయి

వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని కొండారెడ్డి బురుజు నుంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు - న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతోన్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను ఖండిద్దాం అంటూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది నూతన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంటే మీనింగ్ తెలియని వాళ్లు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని వారు నేడు విమర్శించడం సిగ్గు చేటన్నారు. డీఎస్సీ పరీక్షలు రాయని వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు.. ఆరు నెలల్లో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులతో పెట్టుకొని 11 సీట్లకు పరిమితమైందని.. టీచర్స్‌ను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీ పీఠం మళ్లీ కదిలిస్తామని హెచ్చరించారు.

## వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

మొదటిపేజీ తరువాయి

**అరాచకాలపై ఆగ్రహం**

గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారని మంత్రి సవిత విమర్శించారు. శవయాత్రలు, పాదయాత్రల పేరుతో సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. పలాసాలో దానయ్య యాదవ్ కుటుంబానికి భరోసా ఇవ్వకుండా, నిందితులకు కొమ్ముకాయడం దారుణమని అన్నారు. శ్రీకాకుళంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందిపై వైసీపీ నేత దౌర్జన్యాన్ని ఖండించారు. అధికారం కోసం సొంత బంధువులను, కార్యకర్తలను బలి తీసుకోవడం వైసీపీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు.

**పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన**

తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బీసీ, బడుగు, బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇస్తోందని తెలిపారు. "వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం పనులను వేగవంతం చేశామని, అమరావతి, పోలవరం నిర్మిస్తూనే రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**మెగా డిఎస్సీతో పారదర్శకత**

అధికారంలోకి రాగానే పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనేనని, దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం వంటి హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అలజడులు రేపే పార్టీలను ప్రజలు శాశ్వతంగా దూరంగా పెట్టాలని సవిత పిలుపునిచ్చారు.

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు.

ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.

కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు,

ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్పిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించడం మాత్రమే కాదు..

"మార్పు అనేది సవాళ్లు, అవకాశాలతో కూడుకుని ఉంటుంది. జీవితం మనకు ఎన్నో సమస్యలు తీసుకొస్తుంది. కానీ, ఆ సమస్యలే అవకాశాలు కల్పిస్తాయి. మీకు పెద్ద సవాలు ఎదురైనప్పుడు దాన్ని చూసి భయపడకండి. దాన్ని చిన్న చిన్న భాగాలుగా విడదీసి చూడండి. కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యమే సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు. అందుకే, ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలి" అని మోదీ సూచించారు.

"ప్రతి తరానికి జాతీయ బాధ్యత ఉంటుంది. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కూడా భాగస్వామి కావాలి. వచ్చే 30-35 ఏళ్లలో మీరు ఏం చేస్తున్నారన్నదే.. వికసిత్ భారత్‌ను నిర్ణయిస్తుంది. అందువల్ల మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరే.. ఈ దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనేది ఆలోచించాలి. దేశ ప్రయోజనాల కోసం మనం ఏం చేయగలమనేది ప్రశ్నించుకోవాలి" అని ప్రధాని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. పతకాలు స్వీకరించిన వారిలో ఒకరిద్దరే మహిళలు ఉన్నారని, వీరి సంఖ్య ఎక్కువగా ఉంటే బాగుండేదని మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన 'పరం ప్రజ్ఞ'ను ఆయన ప్రారంభించారు.

## డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో డీప్‌ఫేక్ వీడియోలు.. బాలలపై లైంగిక వేధింపుల మెటీరియల్ పై 'మెటా' ప్రతినిధుల బృందంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. ఇందులో భాగంగా డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోవాని మెటా (వీమ్ఖు)ను కేంద్రం ఆదేశించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఉండే కంటెంట్‌కు ఆయా సంస్థలే బాధ్యత వహించాలని పేర్కొంది. భారత చట్టాలకనుగుణంగా మెటా మాధ్యమాలు ఎంత మేరకు నడుచుకుంటున్నాయన్నదానిపై అధికారులు ఆ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ రికమండేషన్ అల్గోరిథమ్‌ల గురించి ఆరా తీశారు.

కంపెనీ ప్రతినిధులతో జరిపిన సమావేశాల ఫలితాలను సమీక్షించిన తర్వాత తదుపరి చర్యలపై కార్యాచరణను ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కూడా స్థానిక చట్టాలను పాటిస్తున్నాయా లేదా అనే విషయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. చర్చల్లో భాగంగా.. తమ ప్లాట్‌ఫామ్‌లలోని డీప్‌ఫేక్‌ల (ణవవజూట్ఖువం)పై కేంద్రం వ్యక్తం చేసిన ఆందోళనలపై మెటా స్పందించింది. అటువంటి కంటెంట్‌ను నిలిపివేసేందుకు తమ వద్ద పలు పరిష్కారాలు ఉన్నాయని తెలిపింది.

ప్రధాని మోదీ విడుదల చేసిన ఓ వీడియో సందేశాన్ని ఫేస్‌బుక్ కొన్ని గంటల పాటు నిలిపివేసినందుకు సమన్లు జారీ చేయడంతో దాని మాతృసంస్థ 'మెటా' ప్రతినిధుల బృందం భారత్‌కు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోని ఇతర కంటెంట్‌పైనా కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోంది. మెటా ప్రపంచ వ్యవహారాల హెడ్ జోయెల్ కప్లన్ నేతృత్వంలోని బృందంతో.. కేంద్ర ఐటీమంత్రి అశ్వినీ వైష్ణవ్ సహా పలువురు అధికారులు చర్చిస్తున్నారు.

## నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం ఘటనలో ఇటీవల తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ప్రియాంకకు ఆప్నియా టెస్ట్ చేయడానికి వైద్యులు ప్రయత్నించగా.. ఆమె శరీరం సహకరించకపోవడంతో విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

"మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. ఆప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమండ్రి ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది" అని కంటతడి పెట్టారు.

ఏం జరిగిందంటే..?

తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో కర్నూలుకు చెందిన ప్రియాంక డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థితో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా.. అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆంద్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టారు. తరువాత మరోసారి బలంగా ఢీకొట్టి.. పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో బుధవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

### సాగునీటి ప్రాజెక్టులకు

## 5వేల కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణెళి లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక



డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
09-08-2026

# బస్సు అధికలోడు ప్రయాణం ప్రమాదం అరికట్టాలని ప్రజల డిమాండ్




ముస్తాబాద్/ ఆగస్టు 8 ప్రజా దివాస్

ప్రభుత్వ బస్సు లీజ్ కు తీసుకోని ప్రజల మహిళల ప్రాణాలతో చెలగాటమా అంటూ ఈ రోజు ఆవునూర్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో అప్పిరియాల్ పార్క్ లో పని చేసేందుకు వెళుతున్న మహిళలకు నిబంధన ప్రకారం కెపాసిటీగా వెళ్లే విధంగా బస్సులను నడపాలని అధిక ప్రజల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పర్యవేక్షించి నిబంధనల ప్రకారం బస్సులు నడిచే విధంగా చూడాలని కోరారు మహిళలను నిబంధనలకు విరుద్ధంగా బస్సులో తరలిస్తున్నారని బస్సు ఆపి మహిళకు భద్రత దృష్ట బస్సు లో 55 మంది కెపాసిటీ ఉండగా 150 మందిని ముస్తాబాద్, నామాపూర్, గూడెం, ఆవునూర్ తుర్కపల్లి గ్రామాల్లో కలిపి 150 మందిని ఒకే బస్సు లో తరలించడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఏమిటని ప్రశ్నిస్తూ ఈ రోజు ఆవునూర్ గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కలిసి బస్సు ఆపి హేచ్చరించారు ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చూసుకోవాలని అదనపు బస్సులు కేటాయించి మహిళలు సురక్షితశీగా చేరుకునేల చర్యలు తీసుకోవాలని బస్సు యాజమాన్యాన్ని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో లో బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి, దాసరి విశ్వనాథ్,కుమ్మరి అంజయ్య కనమెని శ్రీనివాస్ రెడ్డి,బోయిని రవి, పిట్ల రాజు, నక్కదాసరి దేవరాజు,నక్కల సుధాకర్ రెడ్డి,నక్కల మస్కట్ మల్లారెడ్డి పిట్ల చంద్రయ్య నరేష్,గంగాడి శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు ఉన్నారు.

# వేములవాడ భీమన్నను దర్శించుకున్న 'రాజు వెడ్స్ రాంబాయి' హీరో అఖిల్ రాజ్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 08





వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని 'రాజు వెడ్స్ రాంబాయి' మూవీ హీరో అఖిల్ రాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు అఖిల్ రాజ్‌కు స్వామివారి ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ, తెలంగాణలో పుట్టిన ప్రతి ఒక్కరికీ వేములవాడ రాజన్న అంటే ఎంతో ప్రత్యేకమని, తనకు చిన్నతనం నుంచే స్వామివారిపై ఎనలేని భక్తి ఉందన్నారు. ప్రతిసారిలాగే ఈసారి కూడా వచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించి, కోడె మొక్కు తీర్చుకున్నానని తెలిపారు. ఆలయంలో ఎంతో చక్కటి దర్శన ఏర్పాట్లు కల్పించినందుకు ఈవో గారికి, ఆలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఎంతో సంతోషం కలిగిందని కొనియాడారు. తన కెరీర్ గురించి మాట్లాడుతూ, 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం నటి అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి 'క్రేజీ కళ్యాణం' సినిమాలో నటిస్తున్నట్లు వెల్లడించారు. రాజన్న స్వామివారి ఆశీస్సులతో తన రాబోయే సినిమాలకు మంచి విజయం లభించాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా అఖిల్ రాజ్ పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులుగా కొల్లూరి నాగరాజ్ నియామకం

ముస్తాబాద్/ ఆగస్టు8 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు సీనియర్ నాయకులు సుంచు మల్లన్న ఆధ్వర్యంలో పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కొల్లూరి నాగరాజును అధికార ప్రతినిధి నల్లరాజు ప్రధాన కార్యదర్శిగా నల్ల బుచ్చయ్య గుండెల్లి ప్రవీణ్ ఉపాధ్యక్షులుగా కొల్లూరి మహేష్ కోశాధికారిగా సుంచు సుదర్శన్ కార్యదర్శులుగా బడుగు రాకేష్ ముక్క రమేష్ కట్కూరి శ్రీనివాస్ సహాయ కార్యదర్శులుగా మచ్చ సంతోష్ నల్ల సంతోష్ మాదూరి కార్తీక్ బరుకుట శంకర్ సుంచు విజయ్ లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు ఘనంగా బోనాల వేడుకలు

సిరిసిల్ల, ఆగస్టు 8 ప్రజా దివాస్



సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పల్లె రాజు రెడ్డి మాట్లాడుతూ,బోనాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల భక్తి, సంప్రదాయం, ఐక్యత, కృతజ్ఞతలకు ప్రతీక అని అన్నారు. ఆధునిక విద్యతో పాటు విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. మన సంస్కృతే మన గుర్తింపు అని, నేటి తరం విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే తమ మూలాలను, సంప్రదాయాలను గౌరవించాలని ఆయన సూచించారు. పండుగలను ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవడంతో పాటు పరిశుభ్రత, ఐక్యత, పరస్పర గౌరవం వంటి విలువలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. బోనాల వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

# రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు ఘనంగా ఆషాడ బోనాల వేడుకలు







- విద్యార్థుల వేషధారణలతో ర్యాలీ
- గ్రామ ప్రధాన కూడలిలో విద్యార్థులతో బోనాల వేడుకలు

ముస్తాబాద్ /ఆగస్టు 8 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు ఆషాడ మాస బోనాల సంబరాలను పట్టణంలోని ప్రధాన కూడలిలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి బోనాలు పోతరాజుల వేషాదరణ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ,బోనాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల భక్తి, సంప్రదాయం, ఐక్యత, కృతజ్ఞతలకు ప్రతీక అని అన్నారు. ఆధునిక విద్యతో పాటు విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. మన సంస్కృతే మన గుర్తింపు అని, నేటి తరం విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే తమ మూలాలను, సంప్రదాయాలను గౌరవించాలని ఆయన సూచించారు. పండుగలను ఆనందంగా, విద్యార్థులతో కలిసి బాధ్యతాయుతంగా జరుపుకోవడంతో పాటు పరిశుభ్రత, ఐక్యత, పరస్పర గౌరవం వంటి విలువలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. బోనాల వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు

# రైతులకు డ్రోన్ సాంకేతికతపై అవగాహన.. వ్యవసాయ సమస్యల గుర్తింపునకు వినూత్న పద్ధతులు

- పంట పొలాల్లో సందడి చేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

చందుర్తి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 08





తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (౧=ఎఖ) రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో వ్యవసాయ కళాశాల విద్యార్థుల 'ప్రా' (గ్రా=ూా) కార్యక్రమం,డ్రోన్ ప్రదర్శన చేశారు. బి.జె.ఆర్.వ్యవసాయ కళాశాల తుది సంవత్సరం విద్యార్థినులు,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (౧=ఎఖ) ఆధ్వర్యంలో తమ రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ (=ూాఔజ్రూ) కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని చందుర్తి గ్రామ పంచాయతీలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (గ్రా=ూా) నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు అంగోతు దీప్తికల, దీటి సృజన,నిమ్రా,ఆకుల లయ,షిఫ్న స్థానిక రైతులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. (రైతుల)వ్యవసాయ సమస్యలను గుర్తించడం, వనరులను అంచనా వేయడానికి సోషల్ మ్యాపింగ్, రీసోర్స్ మ్యాపింగ్,ప్రాబ్లమ్ మ్యాట్రిక్స్ వంటి వివిధ 'ప్రా' (గ్రా=ూా) పద్ధతులను రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌వీకే (౧=ఎఖ) కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.సాయి కుమార్,చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్యం,ఉపసర్పంచ్ క్రాంతి,గ్రామ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సాంకేతికతతో రైతుల సమయం,పెట్టుబడి,శ్రమ ఎలా ఆదా అవుతాయో వివరించారు. రూరల్ ప్రాంతాల్లోకి తీసుకువచ్చిన విద్యార్థుల ప్రతిభను,చొరవను గ్రామ పెద్దలు,రైతులు,అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. సాంకేతికతతో సమయం,పెట్టుబడి, శ్రమ ఆదా కావడంతో పాటు వ్యవసాయ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని రైతులకు సూచించారు.

# భీమేశ్వరాలయంలో భక్తుల సందడి

- రెండో శనివారం సెలవు కావడంతో కిక్కిరిసిన వేములవాడ క్షేత్రం

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 08







ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. రెండవ శనివారం సెలవు దినం కావడంతో వేములవాడతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను భక్తులు భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, స్వామివారి దర్శనం వేగంగా అయ్యేలా ఆలయ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించారు.

# ఉమ్మడి కరీంనగర్ అభివృద్ధిపై సచివాలయంలో కీలక సమీక్ష.. వేగవంతమైన అభివృద్ధికి ప్రభుత్వ పెద్దల దిశానిర్దేశం

**- ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం**

**- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**





కరీంనగర్ / ప్రజాదివాస్ ఆగస్టు 08

హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన కీలక ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పన, సాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం, పట్టణాభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. అభివృద్ధి పనుల అమలులో ఉన్న పురోగతి, నిధుల వినియోగం, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రజల అవసరాలు, నియోజకవర్గాల వారీగా ఉన్న అభివృద్ధి అవసరాలు, ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులపై ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని కోరారు.సమావేశంలో జిల్లాలో మౌలిక వసతుల బలోపేతం, తాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల విస్తరణ, వ్యవసాయానికి అవసరమైన సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే పనులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలో అభివృద్ధి పరంగా మరింత ముందంజలో నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని సమావేశంలో స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశం నిర్ణయించింది.

# పెద్ది కుటుంబానికి పెద్దదిక్కుగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

**- స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి 2.25 కోట్ల ఆర్థిక సాయం ప్రకటన**

వరంగల్ జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 08

ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కొండంత అండగా నిలిచారు. సుదర్శన్ రెడ్డి కుటుంబ సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకుంటూ, పార్టీ తరఫున రూ. 2 కోట్ల 25 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని నిర్ణయించారు.వరంగల్ జిల్లా పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్లతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం అధినేత కేసీఆర్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం వారి పేరిట చెరో కోటి రూపాయల చొప్పున మొత్తం రెండు కోట్ల రూపాయలను అందించనున్నారు. అదేవిధంగా వృద్ధాప్యంలో ఉన్న సుదర్శన్ రెడ్డి తల్లి శ్రీమతి అమృతమ్మ బాగోగుల నిమిత్తం మరో 25 లక్షల రూపాయలను ఆమె పేరు మీద బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు. ?కేవలం ఆర్థిక సాయంతోనే కాకుండా పిల్లల చదువు, భవిష్యత్తు మరియు వారి కుటుంబ సంక్షేమానికి సంబంధించి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమాలు ముగిసిన



తర్వాత జిల్లా పార్టీ ముఖ్య నాయకులు సమావేశమై కుటుంబ సంక్షేమానికి సంబంధించిన తదుపరి నిర్ణయాలు తీసుకుంటారని, ఎల్లవేళలా ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర దేవస్థానం : రోడ్డు పరిస్థితి ఇలా.. రాజన్న దర్శనానికి పోయేదేలా..!

**- బురదమయంగా మారిన రాజన్న ఆలయ పార్కింగ్ స్థలం**

**- కాలినడకన వెళ్లే వృద్ధులు, చిన్నపిల్లల తల్లుల ఇబ్బందులు**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 08

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లే రహదారి మార్గం శనివారం బురదమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలోకి పెద్ద ఎత్తున నీరు చేరి జలకళ



సంతరించుకుంది. అయితే, ఈ పార్కింగ్ స్థలం గుండా భీమేశ్వర ఆలయానికి వెళ్లే రహదారి మొత్తం బురదగా మారడంతో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు అంతా గుంతలు, బురదతో నిండిపోవడంతో ద్విచక్ర వాహనాలు జారిపడి పలువురు భక్తులు గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు బురదలో నడవలేక అవస్థలు పడుతున్నారు. స్వామివారి దర్శనానికి వెళ్లే మార్గంలో కనీస సౌకర్యాలు లేకపోవడంపై ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి, బురదను తొలగించి భక్తులకు రాకపోకల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వేములవాడలో భర్తపై కత్తితో దాడి..

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 08



వేములవాడ పట్టణంలోని అర్బన్ కాలనీలో కుటుంబ వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఓ వ్యక్తిపై కొంతమంది కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సదరు వ్యక్తి నివసిస్తున్న ఇంటిపైకి కూడా ఆయుధాలతో వెళ్లి దాడికి పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు పాల్గొన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ వివాదాలే ఈ దాడికి ప్రధాన కారణమా లేక మరేవైనా ఇతర కోణాలు ఉన్నాయా అనే అంశంపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి మరియు చికిత్స వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.కొందరు వ్యక్తులు పక్కా పథకం ప్రకారం కత్తులతో తనపై మరియు తన కుటుంబంపై విచక్షణారహితంగా దాడి చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వారి నుంచి ప్రాణహాని ఉందని, ఈ దాడి వెనుక ఉన్న వారిపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరారు.

# వాణి విద్యాలయంలో వైభవంగా బోనాల వేడుకలు

**- పోతురాజుల విన్యాసాలతో అదరగొట్టిన విద్యార్థులు**

**- తెలంగాణ సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకే వేడుకలు: బద్దం అనంతరెడ్డి**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 08






ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం హైస్కూల్లో శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో బోనాలను శిరస్సున ధరించి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. బోనాల ఊరేగింపులో విద్యార్థులు పోతురాజుల వేషధారణలో వేసిన విన్యాసాలు, డప్పు చప్పుళ్లకు అనుగుణంగా వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, తెలంగాణ విశిష్ట పండుగల గొప్పతనాన్ని భావి తరాలకు అందించడానికే పాఠశాలలో ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందో విద్యార్థులకు వివరిస్తూ, అమ్మవారి దయాకటాక్షాలతో ప్రజలంతా పాడిపంటలతో సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో మృతుడి కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా అందజేత

**- ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆసరాగా కేటీఆర్, చల్మెడ బీమా పథకం**

ఎల్లారెడ్డిపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 08




ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు దివంగత బొమ్మనివేణి రాజు కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆటో యూనియన్ నాయకులు అందజేశారు. నాలుగు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజు మృతి చెందాడు. మాజీ మంత్రి కేటీఆర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు సౌజన్యంతో జిల్లాలోని 5 వేల మంది ఆటో కార్మికులకు ఉచితంగా చేయించిన ఆరోగ్య, ప్రమాద బీమా పథకం కింద ఈ పరిహారం మంజూరైంది. మృతుడి భార్య బొమ్మనివేణి భాగ్యలక్ష్మికి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు అల్లే శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో బీమా సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా కష్టకాలంలో ఆటో కార్మికుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు బీమా సౌకర్యం కల్పించిన కేటీఆర్, చల్మెడ లక్ష్మీనరసింహారావులకు ఆటో కార్మికుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆటో కార్మికులు ఎం.ఎ. అంజాద్ పాషా, మేడిపల్లి రాజు, ఎండి ఖాజా, షేక్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేటలో దారుణం.. గొడ్డలితో కొడుకుపై దాడి చేసిన తండ్రి

కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 08



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కన్న తండ్రే కొడుకుపై గొడ్డలితో తీవ్రంగా దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు తన కుమారుడైన రాజేందర్‌పై గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రాజేందర్ రక్తపు మడుగులో అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, తీవ్ర గాయాలపాలైన బాధితుడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. తండ్రి కొడుకుల మధ్య ఈ దారుణానికి ఒడిగట్టడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపడుతుండగా, దాడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాసుల ముందు చట్టం మోకరిల్లిందా..









**- ఫిర్యాదుదారుడిని బట్టి చట్టం మారుతుందా..**

**- లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఖాకీ విలువలు తాకట్టు..!**

**- ఒకే ఆదివాసీ కుటుంబంపై ఐదు తప్పుడు క్రిమినల్ కేసులు నమోదు.. ఇది యాదృచ్ఛికమా.. టార్గెట్ చేశారా..**

**- సంఘటనా స్థలాన్ని చూడకుండానే కేసులు నమోదు చేస్తారా..**

**- ఒకరి ఫిర్యాదు క్రిమినల్.. మరొకరిది సివిల్ నేచర్ ఎందుకో..**

**- పోలీసుల ద్వంద్వ వైఖరిపై విస్మయం!**

**- డీజీపీ జోక్యం చేసుకుని విచారణ జరిపించాలని బాధితులు, ప్రజాసంఘాల డిమాండ్**

ప్రజాదివాస్ ఆగస్టు 08

చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు వ్యవస్థపై సామాన్య ప్రజలకు విశ్వాసం ఉండటమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. పోలీస్‌స్టేషన్ అనేది కేవలం అధికారుల కుర్చీలకు పరిమితమైన కార్యాలయం కాదు.. అన్యాయానికి గురైన సామాన్యుడు ఆఖరిగా నమ్ముకునే ఓ ఆశ్రయం.... కానీ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో చోటుచేసుకుంటున్న కొన్ని ఉదంతాలు ఇప్పుడు పోలీసు వ్యవస్థ తీరుపైనే అనేక అనుమానాలకు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. పలుకుబడి ఉన్న అగ్రకుల శక్తుల కాసుల ముందు చట్టం మోకరిల్లిందా.. అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పలుకుబడితో కాసులు కురిపిస్తే లేనిది కూడా ఉన్నట్లుగా సృష్టించే ఘనత అక్కడి పోలీస్ శాఖ అధికారులకు ఉన్నదని విమర్శలు వినిపిస్తున్నాయి.

### టార్గెట్ ఆదివాసీ కుటుంబంపై మూడేళ్లలో ఐదు క్రిమినల్ కేసులు..!

స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం.. లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఒక ఆదివాసీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని గత మూడు సంవత్సరాలుగా వరుసగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. అగ్రకుల బినామీలైన కొందరి ఫిర్యాదుల మేరకు అసలు నేరస్థలంలో ఎటువంటి నిర్మాణాలే లేకపోయినప్పటికీ.. నిర్మాణాలు కూల్చేశారు అంటూ అబద్ధపు స్టేట్‌మెంట్‌లు ఇస్తే వాటిని కనీసం విచారించకుండానే పోలీసులు కేసులు నమోదు చేయడం ఏ రకమైన న్యాయమని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీ చట్టాలను నిలువునా ఉల్లంఘిస్తూ ఒక ప్రముఖ విద్యా సంస్థకు చెందిన మేదరమెట్ల వెంకట చౌదరి మేనల్లుళ్ళు అనే చెప్పుకునే సోదరులు ఇక్కడ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని.. ఆ అక్రమ దోపిడీని కప్పిపుచ్చుకోవడానికి ఎస్టీ వర్సెస్ ఎస్టీ గొడవలను సృష్టించి పోలీసు శాఖను పావుగా వాడుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ మాట వినడం లేదనే ఏకైక కారణంతో సదరు ఆదివాసీ కుటుంబాన్ని బెదిరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆరోపణలతో కూడిన పోలీస్ ఫిర్యాదు మేరకు నేర స్థలాన్ని పరిశీలించకుండా నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న స్థలం ఎక్కడ ఉన్నదో.. సరిహద్దులు ఎలా ఉన్నాయో.. అసలు ఆ స్థలానికి హక్కుదారులు ఎవరో.. తెలుసుకునే ప్రయత్నం చేయకుండా.. స్థానిక రెవెన్యూ శాఖ, అలాగే నిర్మాణం చేపట్టేందుకు గ్రామ పంచాయతీ శాఖ వద్ద పత్రాలు పరిశీలించకుండా ఒకసారి పొరపాటున క్రిమినల్ కేసు నమోదు చేశారనుకుంటే తెలియక చేసిన తప్పిదం అనుకోవచ్చు.... కానీ ఒకే కుటుంబంపై వరుసగా ఐదు తప్పుడు క్రిమినల్ కేసులు నమోదు చేయడం లక్ష్మీదేవిపల్లి పోలీసులకు మాత్రమే చెల్లింది అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫిర్యాదుదారుల ఆరోపణల ఆధారంగా అయినా స్థలం ఎక్కడ ఉన్నదో..అక్కడ ఎలాంటి నిర్మాణాలు జరిగాయో.. కనీసం స్థానిక రెవెన్యూ రికార్డులు, గ్రామ పంచాయతీ పత్రాలను పరిశీలించే తీరిక కూడా పోలీసులకు లేదా.. అని కుల సంఘాల నేతలు నిలదీస్తున్నారు.

### అధికారులు మారినా.. మారని ఖాకీల తీరు!

లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌లో అధికారులు మారుతున్నా.. బాధితులకు ఎదురవుతున్న వేధింపుల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని వ్యవస్థ మారినా అధికారుల వ్యవహారశైలి మారలేదని బాధితులు వాపోతున్నారు. అగ్రకుల వ్యక్తి బినామీల ఫిర్యాదుకు తక్షణమే స్పందించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ఆదివాసీ కుటుంబం ఫిర్యాదుతో పాటు రికార్డులన్నీ సేకరించి ఇచ్చినప్పటికీ బుట్టదాఖలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని బట్టి లక్ష్మీదేవిపల్లి మండల పోలీసు అధికారులకు ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోవడం లేదా.. లేక అగ్రకుల నేతలకు దాసులుగా పని చేస్తున్నారా.. అంటూ బాధితులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఒకరి ఫిర్యాదు క్రిమినల్.. మరొకరిది సివిల్ ఎందుకో..

ఏదైనా ఒక క్రిమినల్ కేసు నమోదు చేసే ముందు సంఘటనా స్థలాన్ని పరిశీలించడం, పంచనామా నిర్వహించడం, సాక్షులను విచారించడం ప్రాథమిక దర్యాప్తు ప్రక్రియ.. కానీ ఇక్కడ అవేమీ పట్టించుకున్న పాపాన పోలేదని తెలుస్తోంది. అసలు నిర్మాణాలే లేని చోట కూల్చివేతలు ఎలా జరుగుతాయి.. దానికి సంబంధించిన ఫొటోలు, ఆధారాలు ఎక్కడ.. అని న్యాయ నిపుణులు సైతం ప్రశ్నిస్తున్నారు. ఒకే ఘటనపై ఇరు పక్షాలు ఫిర్యాదులు చేస్తే.. ఒకరిది క్రిమినల్ కేసుగా, మరొకరిది (ఆదివాసీలది) సివిల్ నేచర్‌గా మార్చడం వెనుక ఉన్న మతలబు ఏంటో పోలీసులకే తెలియాలి. ఇలాంటి పక్షపాత వైఖరి వల్ల సామాన్య ప్రజలు వ్యవస్థపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయవాదులు హెచ్చరిస్తున్నారు. తమపై దాడి జరిగే అవకాశం ఉందని ప్రాణభయంతో బాధితులు ఏకంగా ఐదు సార్లు అత్యవసర నంబర్ 100కు కాల్ చేసినా రక్షణ కల్పించని పోలీసులు.. ఆ తర్వాత ప్రత్యర్థుల అబద్ధపు ఫిర్యాదులను పట్టుకుని బాధితులపైనే కేసులు పెట్టడం సిగ్గుచేటని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. ఆదివాసీ హక్కుగల భూమి కబ్జా చేసేందుకు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టే నెపంతో కొందరు అగ్రకుల బినామీలు చేసిన హడావుడిని కప్పిపుచ్చేందుకు మరొక వ్యక్తి ద్వారా తప్పుడు ఆరోపణలతో కూడిన ఫిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదు కావడం వెనుక అనేక అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ పట్టా కలిగిన భూ హక్కుదారులైన ఆదివాసీల వ్యవసాయ భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాస్తవ ఘటనపై ఫిర్యాదు చేసినప్పటికీ సివిల్ నేచర్‌గా పరిగణించడంతో లక్ష్మీదేవిపల్లి పోలీస్ శాఖలో ఒకరికి ఒక న్యాయం, మరొకరికి ఒక న్యాయం జరగడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బాధిత కుటుంబం తెలుపుతోంది.

### డీజీపీ జోక్యం చేసుకోవాలి.. నిష్పక్షపాత విచారణ జరగాలి

ఈ అక్రమ వ్యవహారాల వెనుక స్థానిక విచిత్ర సోదరుల ఒత్తిళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పోలీస్‌స్టేషన్ అనేది అధికార ప్రదర్శనకు లేదా అగ్రకులాల ప్రయోజనాలకు వేదిక కాకూడదు. చట్టం ముందు అందరూ సమానులే అనే నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెలుపలి ఉన్నతాధికారులతో ఒక నిష్పక్షపాత విచారణ కమిటీని వేసి, గత మూడేళ్లుగా లక్ష్మీదేవిపల్లి పీఎస్‌లో ఈ కుటుంబంపై నమోదైన ఐదు కేసుల దర్యాప్తు తీరును సమగ్రంగా సమీక్షించాలని బాధితులు, ప్రజాసంఘాలు గళమెత్తుతున్నాయి. అమాయక ఆదివాసీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరిస్తున్నారు.

# దుబ్బాక రోడ్డు పనులు ప్రారంభించాలి

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి**

**- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుంచు మల్లన్న**

ముస్తాబాద్/ ఆగస్టు 8 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రం నుండి దుబ్బాక రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతుంది ఈ రోడ్డుపైన రెండు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేయడం ఏమిటని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు అన్నారు ఈ సందర్భంగా చుంచు మల్లన్న మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సంవత్సరాలు గడుస్తున్న పనులు చేయకుండా నిర్లక్ష్యం ఎందుకు జరుగుతుందని అలాగే రాష్ట్ర ప్రభుత్వ నాయకులు ఇటు కేంద్ర ప్రభుత్వ నాయకులు రోడ్డు నిర్మాణ పనుల సమస్యను సమన్వయంతో కలిసి రోడ్డు పనులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని రెండు రోజుల కిందట కేంద్ర ప్రభుత్వ నాయకులు రోడ్డుపై వరి నాట్లు వేస్తూ నిరసన తెలిపారు నిర్మాణ పనులు చేపట్టాలని నిరసనలు తెలుపుతున్నారు రోడ్డు నిర్మాణ పనులకు అడ్డు ఎవరున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రెండు పార్టీలు అధికారంలో ఉండి రోడ్లు సక్రమంగా లేక నిత్యం ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ఇబ్బందులను తొలగించడానికి ముస్తాబాద్ నుండి దుబ్బాక రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు సీనియర్ నాయకులు సుంచు మల్లన్న ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు కొల్లూరి నాగరాజ్ పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల సంతోష్ ముక్కా రమేష్ మీసా పెద్దులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిపేట ఎస్సైగా ఎన్. రమేష్ గౌడ్ బాధ్యతల స్వీకరణ..

ఎల్లారెడ్డిపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 08



ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎన్. రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు పోలీస్ శాఖ సమన్వయంతో ఎల్లారెడ్డిపేట పరిధిలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తానని ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు.

# కొదురుపాక బ్రిడ్జి వద్ద కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

బోయినిపల్లి మండలం /ప్రజాదివాస్ ఆగస్టు 08




బోయినిపల్లి మండలం కొదురుపాక బ్రిడ్జి పక్కన ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బోయినిపల్లి మండల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. మృతుడు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చాడు, ఇది హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి సంబంధించిన పూర్తి వివరాలు, గుర్తింపు అధికారికంగా తెలియాల్సి ఉంది.

# టాస్క్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బహుమతుల ప్రధానం..

**-టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు**

ప్రజాదివాస్ ఆగస్టు 08



తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం(టాస్క్) ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టాస్క్ రాష్ట్ర అధ్యక్షులు ఆరోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విజన్ జూనియర్ కళాశాల మరియు సాందీపని డిగ్రీ కళాశాలల విద్యార్థులు సిరి చందన,ఫర్హానా బేగం,జీవిత,శ్రీలేఖ బహుమతులను సీనియర్ జర్నలిస్ట్ మరియు ఎడిటర్ అల్లం నారాయణ,ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి రవీందర్ యాదవ్ లు అందజేయడం జరిగిందని టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,అంబేద్కర్ యూనివర్సిటీ సహాయ ఆచార్యులు పడాల లక్ష్మణ్, నరేందర్ గౌడ్,రవీందర్ లు పాల్గొనడం జరిగింది.

# గుమ్మడిదలలో అంగరంగ వైభవంగా బోనాలు

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్**

ప్రజాదివాస్ ఆగస్టు 08



గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో శనివారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలను ప్రజలంతా ఐక్యతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గుమ్మడిదల ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తాము నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుమ్మడిదల ప్రాంత ప్రజలందరికీ మంచి జరగాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ స్థలం లో అక్రమ షెడ్డు





ప్రజాదివాస్ ఆగస్టు 08

సంగారెడ్డి జిల్లా. పుల్కల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలం కబ్జాకు గురైందని, గ్రామం లోని వివిధ కులాల ప్రజలు ఆరోపిస్తున్నారు,అందులో రేకుల షెడ్డు నిర్మించాలని కొంతమంది అనుకోని రాజకీయం చేస్తూ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. గ్రామ ప్రజలు ఎవరు ఏమి చేపినా కూడా షెడ్డు నిర్మాణం చేస్తున్నారు,మంత్రి దామోదర నరసింహ్మా. చెప్పిన కూడా గ్రామం లోని నాయకులు అయన మాటలు పెడిచేవినా పెట్టడం సరికాదు అన్నారు. ఈ సందర్భంగా ఆయా కులాల ప్రజలు మాట్లాడుతూ మంతూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ ఖాళీ స్థలాన్ని హనుమాన్ దేవాలయానికి వచ్చే భక్తుల కోసం, ఆలయం వద్ద వివిధ కార్యక్రమాలు చేసుకునేందుకు వంటలు వండుకునేందుకు ఇబ్బందులు పడొద్దు అని హనుమాన్ ఆలయం కు ఖాళీ స్థలం విడిచిపెట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. గత కొన్ని ఏళ్లుగా లేని ఇబ్బంది ఇప్పుడు కొంతమందికి ఎందుకు వచ్చిందని. అది రాజకీయాలు చేస్తున్నారు. కానీ ఆలయాల్లో రాజకీయాలు చేయొద్దని సూటిగా ప్రశ్నించారు. ఈ ఖాళీ స్థల విషయమై ఇటీవల.జిల్లాకలెక్టర్ కు.మరియు. జడ్.పి.సి.ఈ.ఓ క.మరియు. పుల్కల్ మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసినట్టు వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని కాపాడాలనీ వారు కోరారు.

# అంతర్‌జిల్లా మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్..

**- ఐదుగురు నిందితుల పట్టివేత**

**4 బైక్‌లు స్వాధీనం**

ప్రజాదివాస్ ఆగస్టు 08

అంతర్‌జిల్లా స్థాయిలో మోటార్ సైకిళ్లను దొంగిలిస్తూ, వాటికి నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చి విక్రయిస్తున్న ముఠాను కామారెడ్డి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి దొంగిలించిన మూడు మోటార్ సైకిళ్లతో పాటు నేరాలకు ఉపయోగించిన మరో బైక్‌ను కలిపి మొత్తం నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితులు పరస్పరం సంప్రదించేందుకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సదాశివనగర్ గ్రామానికి చెందిన హనుమంత్ రాజు తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ టీఎస్ -08-హెచ్ వై -8176ను ఈ నెల 24వ తేదీ రాత్రి ఇంటి ముందు పార్క్ చేసి ఉంచాడు. మరుసటి రోజు బైక్ కనిపించకపోవడంతో సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, ఎస్ఐ పుష్పరాజ్ నేతృత్వంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల తీరును పరిశీలిస్తూ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. ఇలా సాగిన దొంగతనాల వ్యవహారం దర్యాప్తులో ఏ1 షేక్ ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్, ఏ4 సయ్యద్ జుబేర్, ఏ5 షేక్ అయాన్, ఏ6 సచిన్ విశ్వనాథ్ ఖండేవాల్ కలిసి ముఠాగా ఏర్పడి మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఏ1 ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్‌లు ఏ2 కు చెందిన టీవీఎస్ రైడర్ టీజీ-16-0674పై తిరుగుతూ హోటళ్లు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను గుర్తించేవారు. అనువైన వాహనాలను గుర్తించిన అనంతరం వాటిని దొంగిలించి ఏ4, ఏ5, ఏ6 లకు తక్కువ ధరలకు విక్రయించేవారని దర్యాప్తులో తేలింది. దొంగిలించిన బైక్‌లను కొనుగోలు చేసిన ఏ4, ఏ5, ఏ6 లు వాటి అసలు నంబర్ ప్లేట్లను తొలగించి నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చుకుని వినియోగించేవారు. అనంతరం వాటిని అధిక ధరలకు విక్రయించి అక్రమంగా లాభాలు పొందేందుకు ప్రయత్నించేవారని పోలీసులు వెల్లడించారు. రూ.7 వేలకే పల్సర్ విక్రయం సదాశివనగర్‌కు చెందిన హనుమంత్ రాజు బైక్ టీఎస్-08- హెచ్ వై -8176ను ఏ1 ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్‌లు దొంగిలించి ఏ6 సచిన్‌కు రూ.7,000లకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం సచిన్ అసలు నంబర్ ప్లేట్‌ను తొలగించి ఎం.హెచ్-26-సి బి-1576 నకిలీ నంబర్ ప్లేట్‌ను అమర్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ బ్రిడ్జి వద్ద అరెస్ట్ ఈ నెల 8న పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ బ్రిడ్జి వద్ద పోలీసులు నిందితుల కదలికలను గుర్తించారు. ఏ4 జుబేర్, ఏ5 అయాన్, ఏ6 సచిన్‌లు నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చిన దొంగిలించిన పల్సర్ మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తుండగా, ఏ1 ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్‌లు మరో మోటార్ సైకిల్‌ను దొంగిలించి హైదరాబాద్‌లో విక్రయించేందుకు టీవీఎస్ రైడర్ పై వెళ్తున్నారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని గమనించిన ఏ1, ఏ2లు తప్పించుకునేందుకు యూ-టర్న్ తీసుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు.



అనంతరం మిగతా నిందితులను కూడా అదుపులోకి తీసుకుని విచారించగా, అంతర్‌జిల్లా మోటార్ సైకిల్ దొంగతనాలకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వాధీనం చేసుకున్న వాహనాలుపోలీసులు నిందితుల వద్ద నుంచి మొత్తం నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బజాజ్ పల్సర్ అసలు నంబర్: ఎంహెచ్-26- సిటీ-8348 । నకిలీ నంబర్: టీఎస్-18-ఏ-9446 బజాజ్ పల్సర్ అసలు నంబర్: టీజీ-18-బి-1382 । నకిలీ నంబర్: టీజీ-16-3642 బజాజ్ పల్సర్ అసలు నంబర్: టీఎస్-08-హెచ్ వై-8176 । నకిలీ నంబర్: ఎంహెచ్-26- సిబి-1576 టీవీఎస్ రైడర్ టీజీ-16-0674 నేరాలకు ఉపయోగించిన వాహనం నిందితులు పరస్పరం సంప్రదించేందుకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు అంతర్‌జిల్లా స్థాయిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి, ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ పుష్పరాజ్, సిద్ధిఖీ సిబ్బంది ఎండీ అజహర్ ఫరూక్, (ఏ ఆర్ పి సి) శంకర్, (సి సి ఎస్) టీమ్‌కు చెందిన రవి, గణపతిలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.

# కామారెడ్డి నియోజకవర్గ అభివృద్దే షబ్బీర్ అలీ లక్ష్యం..

**-రూ.75.19 కోట్ల పంచాయతీరాజ్ నిధులు మంజూరు కావడం హర్షణీయం**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్**

ప్రజాదివాస్ ఆగస్టు 08

కామారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.75.19 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అహర్నిశలు కృషి చేస్తూ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి, మరమ్మతులు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంపై



ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని నాగరాజ్ గౌడ్ అన్నారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిస్తూ, ఆయా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవతో రానున్న రోజుల్లో నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని, పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కామారెడ్డి నియోజకవర్గానికి మహర్దశ రానుందని నాగరాజ్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తోందన్నారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.75.19 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర మంత్రివర్గానికి ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు.

# ఎలుకల మందు తాగి భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం..

**- బిక్కనూరు మండలం బస్వాపూర్‌లో ఘటన**

**- నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

ప్రజాదివాస్ ఆగస్టు 08





కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో భార్యాభర్తలు ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, ఆయన భార్య శ్రీలక్ష్మి కలిసి ఎలుకల మందు తాగినట్లు సమాచారం. ఎలుకల మందు తాగిన విషయం కుటుంబ సభ్యులు, స్థానికులకు తెలియడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. భార్యాభర్తలు ఇద్దరూ ఒకేసారి ఎలుకల మందు ఎందుకు తాగాల్సి వచ్చింది ఆత్మహత్యాయత్నానికి దారితీసిన కారణాలు ఏమిటన్న విషయం ప్రస్తుతం తెలియరాలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం..

**-క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలి**

**-నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

ప్రజాదివాస్ ఆగస్టు 08

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జైల్ భరో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ యూనియన్ కార్యాలయంలో శనివారం ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు.దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా పరిరక్షించాలని ఆయన అన్నారు. బ్యాంకులు, రైల్వేలు, పోస్టల్, టెలికం, సింగరేణి, విమానయాన రంగం తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని చంద్రశేఖర్ కోరారు. మందులపై ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను రద్దు చేసి, సామాన్య ప్రజలకు మందులు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ, మున్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులు, ఇతర అసంఘటిత రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆగస్టు 10న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ భరో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ





నాయకులు రాజనర్సు, సత్యం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాల్నర్సు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇందిరా, బాబాయ్, లక్ష్మి, సవిత, ఆశా యూనియన్ నాయకులు ఇందిరా, రాజశ్రీ, మమత, మున్సిపల్ యూనియన్ నాయకులు ఆయాజ్, మహమ్మద్, సంతోష్, నర్సింగ్‌రావు, ప్రభు, ఏడారపు రాజు, దీవెన, శివ, రాజవ్వ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, కిష్టగౌడ్, దుర్గయ్య, ప్రమీల, అమాలీ సంఘం నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సాయిబాబా, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి సమస్య

## పరిష్కరించకపోతే రోడ్డుపైనే దీక్ష..

**-వర్షపు నీటి కుంటలో కూర్చొని 46, 47వ వార్డు కౌన్సిలర్ల వినూత్న నిరసన**



ప్రజాదివాస్ ఆగస్టు 08

కామారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోతున్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 46, 47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న, లక్ష్మినారాయణ శనివారం వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. కామారెడ్డికరీంనగర్ జాతీయ రహదారిలోని స్టేషన్ రోడ్డుపై పోలీస్ స్టేషన్ ఎదుట భారీగా నిలిచిన వర్షపు నీటిలోనే కుర్చీలు వేసుకుని కూర్చొని అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. కొద్దిపాటి వర్షానికే పట్టణంలోని ప్రధాన రహదారి చెరువును తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ముందుకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రహదారిపై గంటల తరబడి నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లే ప్రధాన మార్గం ఇదే కావడంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్సులు, రోగులను తరలించే వాహనాలు సైతం వరద నీటిలో చిక్కుకుని ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని, దీనివల్ల ప్రాణ నష్టం జరిగే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఏళ్లుగా డ్రైనేజీ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని కౌన్సిలర్లు ఆరోపించారు. తాత్కాలికంగా నీటిని తొలగించడం కాకుండా, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన రహదారిపై నిలిచిన వర్షపు నీటిని తొలగించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అధికారులు ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి సమస్యను పరిష్కరించకపోతే రోడ్డుపైనే పూర్తిస్థాయి దీక్ష చేపట్టడం తప్పదని 46, 47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న, లక్ష్మినారాయణ స్పష్టం చేశారు.

# కామారెడ్డి జిల్లాలో మొబైల్ రికవరీకి ప్రత్యేక బృందం..

**-ఈ ఏడాది ఇప్పటివరకు రూ.1.59 కోట్ల విలువైన 994 ఫోన్లు స్వాధీనం**

**-గత 20 రోజుల్లోనే రూ.32 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్ల రికవరీ**

**- (సి.ఈ.ఐ.ఆర్) ద్వారా ఇప్పటివరకు 5,275 ఫోన్లు గుర్తింపు**

**-బాధితులకు రూ.8.44 కోట్ల విలువైన ఫోన్ల అప్పగింత**




ప్రజాదివాస్ ఆగస్టు 08

మొబైల్ ఫోన్ పోయిందని, చోరీకి గురైందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఈఐఆర్ (సి.ఈ.ఐ.ఆర్) పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందే అవకాశం ఉందని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లలో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, ముఖ్యమైన డేటా ఉండటంతో వాటి భద్రతకు పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ఇన్స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ శ్రీ బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న ఈ ప్రత్యేక బృందం ప్రతి నెల సగటున 150కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తోందని ఆయన వెల్లడించారు.20 రోజుల్లో 200 ఫోన్ల రికవరీ ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 20 రోజుల్లోనే సుమారు రూ.32 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లను ప్రత్యేక బృందం రికవరీ చేసిందని ఎస్పీ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో సుమారు రూ.1.59 కోట్ల విలువైన 994 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు.గత ఏడాది కూడా కామారెడ్డి జిల్లా పోలీసులు సుమారు రూ.3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్పీ గుర్తుచేశారు.సి.ఈ.ఐ.ఆర్ తో 5,275 ఫోన్ల గుర్తింపు సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 5,275 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. వాటిలో సుమారు రూ.8.44 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించినట్లు వెల్లడించారు. మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఎస్పీ అభినందించారు. ఫోన్ పోయిన వెంటనే అప్రమత్తంగా ఉండాలి మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు కాలయాపన చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే మొబైల్‌లోని సిమ్ కార్డు దుర్వినియోగం కాకుండా వెంటనే బ్లాక్ చేయాలని, అనంతరం సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫోన్‌కు సంబంధించిన ఐ.యం.ఈ.ఐ. నంబర్‌ను బ్లాక్ చేయాలని సూచించారు.పోయిన మొబైల్ ఫోన్‌ను ఇతరులు దుర్వినియోగం చేసి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయకుండా, అనుమానాస్పద ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ హెచ్చరించారు.రికవరీ ఫోన్ కోసం సంప్రదించాలి తమ పోయిన మొబైల్ ఫోన్ రికవరీ అయినట్లు సమాచారం అందిన బాధితులు సంబంధిత ధ్రువపత్రాలతో కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ను సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని ఎస్పీ తెలిపారు.మొబైల్ ఫోన్ల రికవరీకి ప్రత్యేక సాంకేతిక బృందం చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రజలకు భద్రతతో పాటు నమ్మకాన్ని కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు.

# సీపీ సజ్జనార్‌పై మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసిన ఉదయ్ కృష్ణారెడ్డి




ప్రజాదివాస్ ఆగస్టు 08

సీపీ తన కుటుంబ సభ్యులను ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించాడంటూ ఫిర్యాదు కస్టడీ సమయంలో విచారణ చేసిన ప్రతి పోలీసుపై ఫిర్యాదు చేస్తున్న ఉదయ్ కృష్ణారెడ్డి విరుద్ధంగా అత్తాపూర్ పోలీసులు వ్యవహరించారని, తనపై అనుచితంగా ప్రవర్తించారని, బూతులు తిట్టారని ఉప్పర్‌పల్లి కోర్టు దృష్టికి తీసుకువెళ్లిన ఉదయ్అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముగిసిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కస్టడీ కస్టడీ ముగిసిన అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు నిన్న రాత్రి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని విచారించేందుకు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సీపీ సజ్జనార్ నిన్న విచారణ సమయంలో చాలా అభ్యంతరకర మాటలు మాట్లాడారని సీపీ సజ్జనార్‌పై ఉదయ్ కృష్ణారెడ్డి మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు మేజిస్ట్రేట్ నుంచి అందరినీ బయటకు పంపించిన జడ్జి సీపీ సజ్జనార్‌తో పాటు విచారణ చేసిన పోలీసులకు నోటీసులు ఇవ్వాలంటూ మేజిస్ట్రేట్‌కు తెలిపిన ఉదయ్ కృష్ణారెడ్డి మేజిస్ట్రేట్ ముందు బోరున విలపించిన ఉదయ్ కృష్ణారెడ్డి సీసీటీవీ కెమెరాలు లేని చోట విచారణ చేసినట్లు ఆరోపణ రిటైర్డ్ ఏసీపీ పూర్ణచందర

# బోనం ఎత్తిన చిన్నారులు..

ప్రజాదివాస్ ఆగస్టు 08

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత ఎల్లమ్మ దుర్గామాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తీసుకొచ్చిన బోనాలను సాంప్రదాయబద్ధంగా అలంకరించి అమ్మవారికి సమర్పించారు. యాప కొమ్మలు చేతబట్టి చిన్నారులు బోనాలు ఎత్తుకొని ఆటపాటలతో సందడి చేశారు. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. అలాగే పోతురాజు





విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆచాజీ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద పాటలు, నృత్య కళలను పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ద్వారా వాటి పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన బోనాల వేడుకలు ఒక పెద్ద పండుగను తలపించేలా వైభవంగా జరిగాయని పేర్కొన్నారు.బోనాల వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ పద్ధతిలో బోనాలు ఎత్తుకోవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇకపై ప్రయోగాలు చేస్తా!: కాజోల్

మహిళల్ని కేవలం సహాయక పాత్రలకే పరిమితం చేయకుండా.. వారికి సినిమాలో మరింత కీలకమైన పాత్ర పోషించే అవకాశాన్ని కల్పిస్తున్నారని అంటోంది బాలీవుడ్ నాయిక కాజోల్. అప్పట్లో ఎన్నో ప్రేమకథలతో హిందీ ప్రేక్షకుల్ని అలరించిన ఈమె.. ఈ మధ్య ఓటీటీ వేదికగా కూడా సందడి చేస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కాజోల్ మాట్లాడుతూ.. "నాకు నచ్చిన ప్రాజెక్ట్‌లను, ఆ పాత్రల ద్వారా ఏదైనా ప్రత్యేకంగా చేయగలనని అనిపించే పాత్రలనే ఎప్పుడూ ఎంచుకున్నాను. ఆ విషయంలో ఇప్పటికీ ఎలాంటి మార్పు లేదు. కానీ ఇకపై ప్రయోగాలు చేయాలనుకుంటున్నా. కొత్త కోణాల్ని ప్రయత్నించాలని, మునుపెన్నడూ చేయని కథల్లో భాగం కావాలని అనుకుంటున్నా. ఏదైనా పాత్ర విషయంలో నాకు నమ్మకం కలగకపోతే ఆ సినిమా చేయను. నచ్చకపోతే వెంటనే నో చెప్పేస్తా" అని అంది. "మహిళా ప్రాధాన్య కథల విషయంలో మనం ఇప్పుడు సరైన దిశలో పయనిస్తున్నాం. ఇది వారిని మంచి కోణంలో చూపిస్తుందో లేదో తెలియదు కానీ.. మహిళలపై కచ్చితంగా ఎక్కువ దృష్టి పడుతోంది. వారి కోసం మంచి పాత్రలను రాస్తున్నార"ని చెప్పుకొచ్చింది కాజోల్.



## కొకులు తల్వార్‌లు పడితే..!

'ది ప్యారడైజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నాని. 'దసరా' విజయం తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో కలిసి ఆయన చేస్తున్న ఈ రెండో సినిమాని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబరు 24న రానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. "ఇగ నుంచి ఈ జాగ ఎవరిదీ.. ఈ దేశం ఎవరిదీ" అంటూ జడల్‌గా నాని చెప్పే డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం హింస, రక్తపాతంతో యాక్షన్ కోణంలో ఆసక్తికరంగా సాగింది. అణగదొక్కబడిన ఓ జాతికి హీరో నాయకుడైతే.. కాకుల్లా ఛీ అనిపించుకున్న తన సమూహంతో కలిసి పోరుకు సిద్ధమైతే ఎలా ఉంటుందన్నది ఈ ప్రచార చిత్రంలో ఆసక్తికరంగా చూపించారు. దీంట్లో జడల్‌గా నాని మేకోవర్.. తన పాత్రని చూపించిన విధానం.. ఎలివేషన్లు.. అన్నీ ఆకర్షణగా నిలిచాయి. మోహన్‌బాబు వింటేజ్ లుక్‌లో ఆకట్టుకున్నారు. "ఛూ అనిపించుకున్న కాకులు తల్వార్‌లు పడితే ఏమైతదో చూపిద్దాం" అంటూ టీజర్ ఆఖర్లో నాని చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది.

## 'రామాయణ'.. ఆస్కార్ రాకపోతే నేను నిరాశపడతాను: మహారాష్ట్ర సీఎం



నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణ'కు ఆస్కార్ అవార్డు రాకపోతే తను తీవ్రంగా నిరాశ చెందుతానని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. నమీత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "రామాయణ'కి ఆస్కార్ రాకపోతే అకాడమీ అవార్డ్స్ జ్యూరీ విషయంలో నేను నిరాశపడతాను. ఇది సాధారణ సినిమా కాదు.. కొన్ని వేల సంవత్సరాలు గుర్తుండిపోయే చిత్రం" అని ప్రశంసించారు. రెండు భాగాలుగా రాబోతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని ప్రపంచ వేదికపై సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలోనూ దేవేంద్ర ఫడణవీస్ ఈ సినిమా గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. "భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా సాంకేతికత జోడించాలని అనుకుంటున్నాం. రామాయణ విషయంలోనూ ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. వాటి క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను నమ్ముతున్నా" అని అన్నారు.రణ్‌బీర్ కపూర్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న ఈ సినిమా నవంబర్ 6న రానున్నట్లు తాజాగా చిత్రబృందం ప్రకటించింది . రెండో భాగం కూడా ఇప్పటికే 50 శాతం షూటింగ్ పూర్తి అయినట్లు రణ్‌బీర్ తెలిపారు.

## నవ్వులే నవ్వులు.. 'కొరియన్ కనకరాజు'కు మెగాస్టార్ విషెస్



'కొరియన్ కనకరాజు' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్‌లలో సందడి చేస్తున్నారు వరుణ్ తేజ్. ఆయన ప్రధానపాత్రలో మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టీమ్‌కు అగ్రకథానాయకుడు చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. వరుణ్‌ను అభినందించారు.'ఈ సినిమాకు వస్తోన్న స్పందనలు చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. ఎక్కడ విన్నా 'నవ్వులే నవ్వులు' అనే మాటే వినిపిస్తోంది. వరుణ్ తేజ్ ఈ విజయాన్ని అందుకోవడానికి అర్హుడు. నీ కష్టానికి, నిబద్ధతకు తగిన ప్రతిఫలం దక్కింది. గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న టీమ్‌కు శుభాకాంక్షలు. త్వరలోనే ఈ సినిమా చూస్తాను. బ్లాక్‌బస్టర్ హిట్ కావాలని కోరుకుంటున్నా" అని చిరంజీవి పోస్ట్ పెట్టారు.ఇక వరుణ్‌ను మాస్ పాత్రలో చూడడం తనకెంతో ఇష్టమని ఆయన భార్య లావణ్య త్రిపాఠి అన్నారు. "ప్రతి సినిమాను ప్రాణంపెట్టి చేస్తావు. 'కొరియన్ కనకరాజు' నీ ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచిపోతుంది. నిరంతరం కొత్త జానర్లను అన్వేషించాలనే అంకితభావమే నిన్ను ఇంత అద్భుతమైన నటుడిగా నిలబెట్టింది" అని వరుణ్‌కు విషెస్ చెప్పింది.

## ఆ ఒక్కడి కోసం నా జీవితాన్ని మార్చుకోలేను: అమీషా పటేల్



'గదర్' బ్యూటీ అమీషా పటేల్ 51 ఏళ్ల వయసులోనూ తాను సింగిల్‌గా ఉండటానికి గల కారణాన్ని తాజాగా వెల్లడించారు. తాను పెళ్లి చేసుకోనని, సింగిల్‌గా ఉండటం వల్లే చాలా సంతోషంగా ఉన్నానని చెప్పారు. ఇటీవల 'ఎక్స్'లో ఆమె 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్ నిర్వహించారు. అందులో ఓ అభిమాని 'మీరు ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు?' అని ప్రశ్నించగా.. అమీషా సూటిగా సమాధానం ఇచ్చారు. 'నన్ను ప్రేమించే వాళ్లు, ఫ్యామిలీ, ఫ్రెండ్స్ 100 మంది ఉన్నారు. ఒక వ్యక్తిని నా జీవితంలోకి ఆహ్వానించి.. అదంతా మార్చేసుకోవాలని అనుకోవట్లేదు" అని సమాధానమిచ్చారు.మీరు చూడడానికి ఇంకా యంగ్‌గా ఉన్నారు. మరి సినిమాలు ఎందుకు చేయడం లేదు? అని మరో అభిమాని అడగ్గా.. 'మీ కాంప్లిమెంట్స్‌కి థాంక్స్. నేను రూ.100 కోట్లు, రూ.50 కోట్లు, రూ.200 కోట్లు పెట్టి సినిమాలు తీసే ప్రొడ్యూసర్ల బకెట్ లిస్ట్‌లో లేను. బహుశా రూ.500 కోట్లతో మరో ధమాకా నా డెస్టినీలో ఉందేమో!" అని బదులిచ్చారు.ఇక, 2023లో అమీషా.. సన్నీ దేవోల్‌తో కలిసి 'గదర్ 2'లో నటించారు. 1947 దేశ విభజన నేపథ్యంలో తెరకెక్కిన ఆ సినిమాలో తారా సింగ్‌గా సన్నీ, ఆయన ప్రియురాలు, పాకిస్థాన్ యువతి సకీనా పాత్రలో అమీషా నటనను ప్రేక్షకులు మర్చిపోలేరు. సల్మాన్ ఖాన్, సుస్మితా సేన్, టబు లాంటి స్టార్స్‌లాగే అమీషా కూడా పెళ్లి చేసుకోకుండా జీవితాన్ని తనకు నచ్చినట్టుగా గడుపుతున్నారు. వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ స్పాట్‌లైట్‌కు దూరంగా ఉంచుతూ కెరీర్‌పై ఫోకస్ చేస్తున్నారు.

## డ్యాన్సర్స్ అసోసియేషన్‌కు ఇకపై సహాయ నిరాకరణ: ఫిల్మ్ ఫెడరేషన్



హైదరాబాద్: డ్యాన్సర్స్ అసోసియేషన్‌కు సహాయ నిరాకరణ చేస్తున్నట్లు ప్రకటించిన ఫిల్మ్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రెసిడెంట్, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత తీరును ఎండగడుతూ లేఖ విడుదల చేసింది."ప్రముఖ నటుడు చిరంజీవి, ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయాలను ధిక్కరిస్తూ సుమలత ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారు. సస్పెండ్ చేసినా సభ్యులను కలుపుకొని వెళ్లాలని కౌన్సిల్ సమావేశంలో అందరం నిర్ణయం తీసుకుని అవకాశం ఇచ్చాం. నేటి నుంచి ఫిల్మ్ ఫెడరేషన్ ఎలాంటి సహాయ సహకారాలు అందించదు. అసోసియేషన్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎటువంటి బాధ్యత తీసుకోదు. ఫిల్మ్ ఛాంబర్‌తో జరిగే వేతనాల అగ్రిమెంట్ విషయంలో ఫెడరేషన్ నుంచి ఎలాంటి మద్దతు ఉండదు. మా నిర్ణయంతో మిగతా 23 క్రాఫ్ట్స్ కూడా డాన్సర్స్ అసోసియేషన్‌కు సహాయ నిరాకరణ చేస్తాయి" అని ఫిల్మ్ ఫెడరేషన్ పేర్కొంది.